



# పవన్ మరో యోగి ఆదిత్యా నాథ్

టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రముఖ దర్శకులలో ఒకరైన కృష్ణవంశీ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ గురించి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ రియల్ లైఫ్ హీరో అంటూ కృష్ణ వంశీ పొగడ్తలతో ముంచెత్తాడు. ప్రస్తుతం ఏపీలో హాట్ టాపిక్ అయిన ఓ అంశం గురించి మీ అభిప్రాయం చెప్పాలని ఒక నెటిజన్ కృష్ణవంశీని కోరారు. ఆ కామెంట్ కు కృష్ణవంశీ స్పందిస్తూ మన డిప్యూటీ సీఎం పవన్ పై నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయన్నారు. అవి నీతిమయంగా మారిన రాజకీయాల్లో పవన్ విలువలు, విశ్వాసాలు నింపడానికి కష్టపడుతున్నాడని కృష్ణవంశీ పేర్కొన్నారు. భగవంతుడు పవన్ కు ఎప్పుడూ అండగా నిలబడాలని కోరుకుంటున్నానని ఆయన కామెంట్లు చేశారు. నిజం ఎప్పటికైనా నిజమేనని దాన్ని ప్రూవ్ చేయడానికి ఎవరి అంగీకారం అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. పవన్ రియల్ లైఫ్ హీరో అని ఇది మరోసారి ప్రూవ్ అయిందని ఆయన తెలిపారు. పవన్ లాంటి రాజకీయ నాయకులు ఎంతోమంది రావాలని కృష్ణవంశీ చెప్పుకొచ్చారు. యోగి ఆదిత్యనాథ్ తర్వాత అలాంటి విలువలు, తెలివితేటలు ఉన్న ప్రత్యేక రాజకీయవేత్త పవన్ అని కృష్ణవంశీ చెప్పుకొచ్చారు. కృష్ణవంశీ కామెంట్స్ పవన్ ఫ్యాన్స్ కు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయి. పవన్ ప్రస్తుతం పొలిటికల్ కార్యక్రమాలతో బిజీగా ఉండటంతో పాటు సమకాలీన అంశాల గురించి స్పందించడం ద్వారా వార్తల్లో నిలుస్తున్నారు. పవర్ స్టార్ త్వరలో హరిహర వీరమల్లు సినిమా షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 2025 మార్చిలో ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది.

# శోభితా కామెంట్స్ వైరల్



శోభిత ధూళిపాళ్ల... టాలీవుడ్ ప్రేక్షకులకు ఇప్పుడు పరిచయం అక్కర్లేని పేరు.. అక్కినేని నాగ చైతన్యను ఇటీవల ఆగస్టు 9న నిశ్చితార్థం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షించిందీ అమ్మడు. త్వరలోనే ఈ జంట పెళ్లి చేసుకోబోతున్నారు. ఇక చైతుతో నిశ్చితార్థం అయ్యాక శోభిత మరింత పాపులర్ అయింది. శోభిత ఏం మాట్లాడినా, ఏ ఫోటో పెట్టినా వైరల్ అవుతుంది. శోభిత లవ్ సితార అనే ఓటీటీ సినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ క్రమంలో ఓ బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శోభిత మాట్లాడుతూ తన నిశ్చితార్థం, పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. నిశ్చితార్థం తర్వాత శోభితా ఇచ్చిన ఫస్ట్ ఇంటర్వ్యూ ఇదే కావడం విశేషం. ఈ ఇంటర్వ్యూలో శోభిత మాట్లాడుతూ.. నా నిశ్చితార్థం, పెళ్లి గ్రాండ్ గా చేసుకోవాలని నేను కలలు కనలేదు. వాటి కోసం ప్లాన్స్ వేసుకోలేదు. సాంప్రదాయంగా సింపుల్ గా జరిగితే చాలనుకున్నా. అనుకున్నట్టే సింపుల్ గా ఫ్యామిలీ మధ్యలో జరిగింది. నా వరకు అది పర్ఫెక్ట్. నేను పెళ్లి చేసుకోవాలి, పిల్లలను కనాలి అనుకునేదాన్ని. మాతృత్వంలోని అనుభూతిని పొందాలి అని ఎన్నో సార్లు అనుకున్నాను. అలాగే నా పేరెంట్స్, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తారు. అందుకే నేను ఎంత ఎదిగిన నాకు సంబంధించినవి సాంప్రదాయంగా మా పేరెంట్స్ సమక్షంలో జరగాలి అనుకుంటాను అని తెలిపింది. దీంతో పెళ్లి కూడా సింపుల్ గా ఫ్యామిలీ, సన్నిహితుల మధ్య సాంప్రదాయంబద్ధంగా జరుగుతుందని తెలుస్తుంది. అంతే కాకుండా మోడల్ గా, హీరోయిన్ గా సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతూ అందరికీ భిన్నంగా పెళ్లి, పిల్లల విషయంలో సాంప్రదాయాలే ముఖ్యమంటున్న శోభితా వ్యాఖ్యలు వైరల్ గా మారాయి.

# 50 సెకన్లకు 5 కోట్లు!



ఫిల్మ్ ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్న అతికొద్ది మంది సీనియర్ హీరోయిన్లలో ఒకరు నయన తార. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రేమాయణాలు, బ్రేకప్‌లతో కూడా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలిచింది. శింబు, ప్రభుదేవలతో పెళ్లి దాకా వెళ్లి ఆ ఇద్దరితో వర్కవుట్ అవ్వక చివరికి డైరెక్టర్ విఘ్నేష్ శివన్‌ను పెళ్లి చేసుకుంది. అయితే రియల్ లైఫ్‌లో ఎన్ని కాంట్రవర్సీలు జరిగినా ఇండస్ట్రీలో మాత్రం ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. సౌత్ లో అత్యంత పారితోషికం తీసుకునే ఏకైక హీరోయిన్‌గా చక్రం తిప్పింది నయనతార. షారూక్ ఖాన్ జవాన్ సినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన నయన్ అందకుముందు దక్షిణాదిలో ఒక్క సినిమాకు రూ. 5 కోట్ల తీసుకునేదట. ఇక జవాన్ మూవీ తర్వాత నయన్ తన రేట్ పెంచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఒక్క సినిమాకు రూ.10 కోట్లు డిమాండ్ చేస్తోందట. ఈ క్రమంలో నయన్‌కు సంబంధించిన మరో విషయం వైరల్ అవుతోంది. ఒక 50 సెకండ్ల యాడ్‌లో నటించటానికి నయన్ రూ. 5 కోట్లు తీసుకున్నారని సమాచారం. సౌత్‌లో ఒక మూవీకి నెలంతా కాల్ షీట్స్ కేటాయించి పొందే రెమ్యునరేషన్‌కు సమానంగా 50 సెకండ్ల యాడ్‌తో పొందిన ఏకైక నటి నయనతారనే కావచ్చు. కొన్ని నెలల నుంచి డీటీహెచ్ టాటా స్కై సౌత్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా నయన్ కొనసాగుతోంది. దీంతో ఈ పారితోషికం చెల్లించింది టాటా స్కై అని చర్చించుకుంటున్నారు.

# ఆమెకు ఆర్జీవీ ఫుల్ సపోర్ట్

తెలుగు బిగ్ బాస్ సీజన్ 8 సాగుతున్న సంగతి తెలిసిందే. మూడు వారాల క్రితం షో ప్రారంభం కాగా, ముగ్గురు కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అయ్యారు. ప్రస్తుతం నాలుగో వారం సాగుతుంది. అయితే ఈ సారి సోనియా వెళ్లిపోతుందని పలువురు బిగ్ బాస్ ఆడియన్స్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సోనియాకు సపోర్ట్ గా డైరెక్టర్ ఆర్జీవీ పోస్ట్ పెట్టడం ఆసక్తికరంగా మారింది. ప్రతి సీజన్ లోను ఆర్జీవీ కాంపౌండ్ నుంచి ఎవరో ఒకరు బిగ్ బాస్ కి వెళ్తారు. అలా ఈసారి సోనియా వెళ్లింది. సోనియా ఆర్జీవీ నిర్మాణంలో నటిగా కరోనా, ఆశ.. వంటి పలు సినిమాలు చేసింది. సోనియా గతంలో ఆర్జీవీతో కలిసి దిగిన ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. అలా ఆర్జీవీ ట్యాగ్ తో సోనియా లోపలికి వెళ్లడంతో ఆర్జీవీ ఫ్యాన్స్ నుంచి కూడా ఆమెకు సపోర్ట్ వచ్చింది. ఇప్పుడు ఆర్జీవీ తన సోషల్ మీడియాలో సోనియాతో దిగిన ఫోటో షేర్ చేస్తూ.. యాటిట్యూడ్ కి, ధైర్యానికి నిదర్శనం అయిన సోనియా బిగ్ బాస్ లో బాగా ఆడుతుంది. మీరు కూడా ఆమెకు సపోర్ట్ చేసి ఆమెకు ఓట్లు వేయాలని పోస్ట్ చేసాడు. మరి ఆర్జీవీ సపోర్ట్ కలిసొచ్చి సోనియా ఎక్కువ రోజులు హౌస్ లో ఉంటుందా చూడాలి. ఇకపోతే గతంలో సైతం ఆర్జీవీ బిగ్ బాస్ భామలు అరియానా, అశురెడ్డిలతో ఇంటర్వ్యూల పేరుతో సోషల్ మీడియాలో చేసిన హంగామా తెలిసిందే. ఒక వేళ సోనియా ఎలిమినేట్ అయి బయటికొస్తే వీళ్లిద్దరూ కలిసి ఏం చేస్తారో చూడాలి.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999